
జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :145 పేజీలు 8 వెల : 5 గురువారం 05 మార్చి 2026









# జర్నలిస్టుల చలో విజయవాడ

## సమస్యలపై భారీగా ర్యాలీ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎపిబిజెఎ) సంయుక్త ఆధ్వర్యాన 'జర్నలిస్టుల చలో విజయవాడ' కార్యక్రమంలో భాగంగా బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా ర్యాలీగా ప్రారంభమై విజయవాడలోని రాఘవయ్య పార్కు నుండి బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరు నెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని కొనసాగించాలని కోరారు. ర్యాలీ అనంతరం కళాక్షేత్రంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సభలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.



## ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే లక్ష్యం

పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణపై లోకేశ్

-2లో

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ

4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినయోగం మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్ పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు

- చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- 20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక
- 30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు
- టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి
- రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన
- విశాఖలో ఐటి కంపెనీలు స్థాపన జరుగుతున్నాయి

అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు

ఐటీ, జీసీసీ, డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం. క్వాంటం సిటీగా అమరావతి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్టికల్చర్ ప్రాధాన్యం. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ? అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్. నెల్లూరులో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రిగ్÷నైరీ.. సీమలో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. అతిథి దేవోభవ అనేది మన విధానం. ఆత్మీయత పంచడంలో మనల్ని మించిన వారు లేరు. టూరిజం కేవలం ఆదాయ వనరు కాదు. తెలుగు నేల సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే వేదిక.

-2లో



-2లో

## వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

### 25కు చేరిన మృతుల సంఖ్య

. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది.

# సింగూర్ డ్యామ్

## భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

- త్వరలోనే స్వయంగా డ్యామ్ ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా



-2లో

ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష



-2లో

## మండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ వ్యవహారం

- మంత్రి అచ్చన్న క్రిస్టియన్ వ్యాఖ్యలపై మండిపడ్డ వైసిపి
- స్పీకర్ పోడియం వద్ద ఆందోళనకు దిగిన వైసిపి సభ్యులు
- అచ్చన్న క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- స్పీకర్ మోషెన్ రాజుకు మంత్రి అచ్చన్న క్షమాపణలు

గందరగోళం మధ్య వాయిదా..తిరిగి నేటికి సభ వాయిదా



-2లో

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి




-2లో

## జైలు నుంచి విడుదలయిన బాల్క తదితరులు

క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక గూండాగిరీ

మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు



-2లో

## ఐదోరోజూ పరస్పర దాడులు

- ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు
- టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం

మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

- 6 లక్షల మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ
- ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



-2లో

తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు.

# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

-2లో

త్వరలోనే వివరాలు బయటపెడతాం
జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



ఉదయం

## ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే లక్ష్యం



అమరావతి:: ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల బిల్లు సవరణకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ బుధవారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 27వ తేదీన అసెంబ్లీలో ఈ బిల్లు ఆమోదించి శాసనమండలికి పంపించామని ప్రస్తావించారు. అక్కడ బిల్లు ప్రవేశపెట్టలేదని... వంద రోజులు దాటడంతో మళ్లీ బిల్లు అసెంబ్లీకి వచ్చిందని చెప్పుకొచ్చారు. 1996లో చంద్రబాబు సీఎం అయ్యాక ఫ్యాక్షన్ రాజకీయాలపై యుద్ధం ప్రకటించారని గుర్తుచేశారు. 2004 తర్వాత దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 164మంది తెలుగుదేశం కార్యకర్తలను దారుణంగా చంపేశారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను పరామర్శించి వెళ్లే లోపే మరో హత్య జరిగిన పరిస్థితి ఉండేదని తెలిపారు. ఈ హత్యలకు గురైన వారి పిల్లలను చదివించేందుకు ఎన్టీఆర్ స్కూల్లో ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆ పిల్లలు ఫ్యాక్షన్‌లోకి వెళ్లకుండా మంచి భవిష్యత్తు ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని అన్నారు. 2019 నుంచి 2024 మధ్యలో కూడా ఇలాంటి హత్యలు చాలా జరిగాయని ప్రస్తావించారు. బీసీ వర్గానికి చెందిన తోట చంద్రయ్యను 2022 జనవరి 12వ తేదీన దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన నిలబడ్డారని.. ప్రజల కోసం పోరాడారని కీర్తించారు. నడిరోడ్డుపై చంద్రయ్యను గొంతు కోసి చంపారని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. 'జై జగన్' అంటే వదిలేస్తామని చెప్పినా చంద్రయ్య భయపడలేదన్నారు. వైసీపీ హయాంలో 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అన్నందుకు ఆయనను చంపివేశారని ధ్వజమెత్తారు. చంద్రయ్య హత్య ఎలా జరిగిందో దేశం మొత్తం చూసిందని అన్నారు. చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వటం కోసం కూటమి పార్టీలు సమ్మతించాయని తెలిపారు. గతంలో శాసనసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించినా.. శాసనమండలి దాన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. కనీసం బిల్లుని తిరస్కరించినా.. మనం అసెంబ్లీలో ఆమోదించుకునేవాళ్లమని తెలిపారు. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇచ్చే బిల్లును అసెంబ్లీలో ఆమోదించాలని, ఫ్యాక్షన్‌కు అడ్డుకట్ట వేసి... ఇలాంటి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి నారా లోకేశ్ కోరారు.

## వేట్లపాలెం ఘటనలో మరొకరు మృతి

### 25కు చేరిన మృతుల సంఖ్య



కాకినాడ: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## మండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ వ్యవహారం

అమరావతి:ఏపీ శాసనమండలిలోగందరగోళ పరిస్థితి నెలకొనడంతో చైర్మన్ మోషేన్ రాజు సభను గురువారానికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై తీవ్ర వాదోపవాదాలు నెలకొన్నాయి. ఈక్రమంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతుండగా వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. చైర్మన్ పోడియం ఎక్కి నినాదాలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. అంతకముందు.. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో రగడ చోటుచేసుకుంది. మాజీ సీఎం జగన్‌ను క్రిస్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు ఆందోళకు దిగారు. దీంతో సభను ఒకసారి వాయిదా వేశారు చైర్మన్. తిరిగి మొదలైన తర్వాత కూడా.. జగన్‌కు క్షమాపణ చెప్పాలని వైసీపీ సభ్యులు నినాదాలు చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'జగన్‌ను నేను క్రిస్టియన్ అని అన్నాను, ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. జగన్ క్రిస్టియన్ కాదని చెప్పమనండి అంటూ సవాల్ విసిరారు. 'టీవీలో చూసి ఉంటారు కదా జగన్... కాదని చెప్పమనండి' అని మంత్రి అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు కుటుంబంతో తిరుమల దర్శనానికి ఎందుకు రాలేదని నిలదీశారు. వైసీపీ సభ్యులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. దీంతో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి జగన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం తీవ్ర వివాదంగా మారి.. పాలక, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, విమర్శలు కొనసాగుతుండగా.. రచ్చకు దారితీసింది.. లడ్డూ అంశంపై చర్చ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మండలి చైర్మన్ మోషేన్ రాజు ఇద్దరు క్రిష్టియన్స్ అంటూ వ్యాఖ్యానించారు. అయితే, అచ్చెన్నాయుడు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు చైర్మన్ మోషేన్‌రాజు.. తాను క్రిస్టియన్ కాదని చెప్పారు.. తాను హిందువునని తెలిపారు మండలి చైర్మన్.. అంతేకాదు.. తనను క్రిస్టియన్ గా మార్చాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాకుండా.. అచ్చెన్నాయుడు క్షమాపణలు చెప్పాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు.. దీంతో, శాసన మండలిలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.. ఈ సందర్భంగా మళ్లీ మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు.. తాను మండలి చైర్మన్ క్రిస్టియన్ అనుకున్నాను.. ఆయన తాను హిందువును అని చెప్పారు.. అందుకే నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకుంటున్నాను అన్నారు.. మండలి చైర్మన్ కు తప్పు అయ్యిందని ఒప్పుకుంటున్నా అన్నారు అయినా, మండలిలో మంటలు తగ్గలేదు.. మొత్తంగా క్రిస్టియన్స్ వ్యవహారంలో మండలిలో రచ్చగా రేపగా.. మంత్రి అచ్చెన్నాయుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా.. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కాసేపు శాసన మండలి వాయిదా పడింది.. ఈ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రసంగించారు. వైసీపీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రూ.320లకు కిలో ఆవు నెయ్యి ఎక్కడైనా దొరుకుతుందా?' అని ప్రశ్నించారు. వీళ్లు హిందువులు ఎలా అవుతారంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి అన్నారు. రూ.320లకు ఆవు నెయ్యి కొనాలని అడుగుతున్న వైసీపీ సభ్యులు.. ఎమ్మెల్సీలు ఎలా అయ్యారని నిలదీశారు. సోమువీర్రాజు మాట్లాడుతున్న సమయంలో పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో చైర్మన్ సభను గురువారానికి వాయిదా వేశారు.

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

**101 మంది గల్లంతయినట్లు సమాచారం**



కొలంబో: ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ



అమరావతి: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు.

పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశం జరిగిది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎస్ఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి 3 ఎకనామిక్ రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాం. 2047 నాటికి విశాఖ రీజియన్‌లో 800 బిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగం అభివృద్ధికి మాస్టర్ ఎ÷-లాన్‌కు రూపకల్పన చేశాం. ఐటీ, జీసీసీ, డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం. క్వాంటం సిటీగా అమరావతి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్టికల్చర్ ప్రాధాన్యం. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ? అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్. నెల్లూరులో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ ర్గి÷నైరీ.. సీమలో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. అతిథి దేవోభవ అనేది మన విధానం. ఆత్మీయత పంచడంలో మనల్ని మించిన వారు లేరు. టూరిజం కేవలం ఆదాయ వనరు కాదు. తెలుగు నేల సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే వేదిక.పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించాం. క్యాపిటల్ సబ్సిడీ, రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులు, పారదర్శక భూ కేటాయింపులు వంటి చేశాం. హోటళ్లు, రిసార్టులు, టెంట్ సిటీలు, థీమ్ పార్కులు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు వచ్చాయి. దీంతోపాటు పర్యాటక ఉపాధి, కారవాన్, హోమ్‌స్టే, బి అండ్ బి విధానాలు.. అడ్వెంచర్ స్పోర్ట్స్ మార్గదర్శకాలను రూపొందించాం. టెంపుల్

టూరిజానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం అని అన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో టూరిజం రంగంలో 102 ఓనీజల ద్వారా రూ.18,448 కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 3,06,648 ఉద్యోగాలను రాబోతున్నాయి. ఎనిమిది ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్రం రూ.428 కోట్ల మేర నిధులను గ్రాంట్‌ను అందించింది. రూ.98 కోట్లతో సూర్యలంక బీచ్, రూ.94 కోట్లతో అఖండ గోదావరి, రూ.78 కోట్లతో గండికోట గార్జ్, రూ.54 కోట్లతో సింహాచలం ఖఖీంఊ÷ూంఆ ప్రాజెక్ట్, రూ.30 కోట్లతో బొర్రా గుహలు, రూ.25 కోట్లతో అహోబిలం, రూ.25 కోట్లతో నాగార్జునసాగర్ బౌద్ధ సర్క్యూట్ చేపట్టాం అని చంద్రబాబు తెలిపారు.

## సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు



హైదరాబాద్:సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సమీక్షించారు. మొత్తం 13 కి.మీ.లో 9 కి.మీ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.మీ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా

ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను పనులకు ఉగాదిలోగా శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టాలని మంత్రులు ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టు సుందరీకరణ , పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆందోల్ నియోజకవర్గం లో చిన్న నీటి ప్రాజెక్టులైనా చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను పూర్తి చేసి ఈ సీజన్లో రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

హైదరాబాద్:యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు. అక్కడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదన్నారు.

## ఐదోరోజూ పరస్పర దాడులు

టెహ్రాన్: ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాక్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది.

## జైలు నుంచి విడుదలయిన బాల్క తదితరులు

ఆదిలాబాద్: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు

# కేజీబీవీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

## బోయిన్ పల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

**ఉదయం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**



మార్చి 04 : బోయిన్ పల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, కోడిగుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. బుధవారం రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తు నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

# హైదరాబాద్ దూల్పేట్‌లో గంజాయి బంగ్ పట్టివేత?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హోలీ సందర్భంగా దూల్పేట్-నాంపల్లి ప్రాంతంలో ఎస్‌టీఎఫ్,ఎక్సైజ్ అధికారులు 2.622 కిలోల గంజాయితో తయారుచేసిన బంగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మూడు కేసుల్లో ఆరుగురిని అరెస్ట్ చేశారు.
గంజాయితో తయారు చేసిన బంగ్‌ను హోలీ వేడుకల్లో వినియోగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బేగం బజార్,చుడి బజార్ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు.
మూడు కేసులు నమోదు చేసి నిందితులను దూల్పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామ రక్ష... జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించాలని,హెల్మెట్టే వారికి మరియు వారి కుటుంబానికి శ్రీరామరక్ష అని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.బుధవారం రోజున జొన్నగిరి గ్రామంలో మంత్రాలయం -- బెంగళూరు ప్రధాన రహదారిపై వాహనదారులకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మల్లికార్జున మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు అతివేగంతో వాహనాలను నడపరాదని,తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని తెలియజేశారు.ఆటో డ్రైవర్లు కూడా పరిమితిని మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని ఎస్.ఐ తెలియజేశారు.కారులో ప్రయాణించేవారు తప్పక సీట్ బెల్ట్ ను ధరించాలని ఆయన తెలియజేశారు. వాహనదారులందరూ వాహనాలకు సంబంధించిన రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని తెలియజేశారు.ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలతో పాటు జరిమానాలు కూడా విధించబడతాయని వాహనదారులను ఎస్.ఐ మల్లికార్జున హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసు అధికారులకు సహకరించి గమ్యస్థానాలను సురక్షితంగా చేరాలని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటర్ వైర్ల దొంగల ముఠా అరెస్ట్.

**రూ1.15 లక్షల నగదు 15 కేజీల రాగి స్వాధీనం.**

**ఉదయం న్యూస్ రుద్రవరం**



నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మరియు ఆళ్లగడ్డ ఎస్డిపిఓ ఆదేశాల మేరకు రుద్రవరం పోలీసులు దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వివిధ మండలాల్లో రైతుల బోర్ల వద్ద విద్యుత్ వైర్లను కట్ చేసి దొంగిలిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాలో నలుగురిని అరెస్ట్ చేసినట్లు సిరివెళ్ల సీఐ డి. రాము వెల్లడించారు. గత కొంతకాలంగా రుద్రవరం, మహానంది, గోస్పాడు, సిరివెళ్ల, ఆళ్లగడ్డ, దొర్నిపాడు మరియు చాగలమర్రి మండలాల్లోని పొలాల్లో పంప్ సెట్ల వైర్లు దొంగతనానికి గురవుతున్నాయి. దీనివల్ల రైతులకు ఆర్థికంగానే కాకుండా, సాగు నీరు అందక పంట నష్టం కూడా వాటిల్లుతోంది. దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో రుద్రవరం శివారులోని హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద నిందితులు ఉన్నారనే సమాచారంతో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐ భూపాల్ రెడ్డి మరియు వారి బృందం దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో సిరివెళ్ళకు చెందిన ఇండ్ల నరసింహులు, ఇండ్ల వెంకటేశ్వర్లు,ఇండ్ల రంగయ్య, అహోబిలం కు చెందిన యాట చిన్నయ్య ఉన్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి దాదాపు 15 కిలోల రాగి వైర్లు మరియు గతంలో దొంగిలించిన సొత్తును విక్రయించగా వచ్చిన రూ. 1,15,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ వైర్లను కొనుగోలు చేస్తున్న సిరివెళ్ల మరియు ఆళ్లగడ్డకు చెందిన గుజరీ షాపుల యజమానులైన షేక్ హుస్సేన్ బాషా, షేక్ మాలిక్ బాషా మరియు షేక్ ఖాదర్ బాషాలను కూడా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. దొంగలు పగలు పొలాల్లో తిరిగి ఎక్కడెక్కడ మోటార్లు ఉన్నాయో గమనిస్తారని, ఎవరైనా ప్రశ్నిస్తే "పిట్టల కోసం వచ్చాము" అని నమ్మిస్తారని సీఐ హెచ్చరించారు. రైతులు తమ పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసిన ఎస్ఐ జయప్ప మరియు ఇతర పోలీసు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించినట్లు తెలిపారు

# ఆకస్మికంగా తనిఖీ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం నగళ్లపాడు మండల ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 న్యామతుల్లా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాజరు పట్టి, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. నిర్దేశిత మెనూ ప్రకారం వంటకాలు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల ఎచ్ఎం సయ్యద్ దావూద్, ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే విరుపాక్షి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల పరిధిలో ఎల్లర్తి గ్రామం లో సర్పంచ్ కురువ చాముండిస్వారి ఆధ్వర్యంలో బుధవారంఆలూరు శాసన సభ్యులు విరూపాక్షి జన్మదినం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి కేక్ కట్ చేసి అనాథలకు బ్రెడ్ పంపిణీ చేసి గిరి మాట్లాడుతూ ఆలూరు శాసన సభ్యులు విరూపాక్షి నియోజకవర్గ లో ప్రజలు పక్షాన నిలబడి ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తొడుగ ఉన్నారు ఇలాంటి జన్మదినం ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో నాయకులు శీను కృష్ణా రాజ వీరేష్ శేఖర్ పాల్గొన్నారు

# వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి.విద్యాపర్తిగా పేరుందిన వనపర్తి ఒడికి చేరిన కేంద్రీయ.విద్యాలయం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్న విద్యా బోధన్ఎ్ౕజ లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.
Comp no : 39810
F. NO : 11072-6 (TELA) 2025-admn.I/2274-94ప్రకారం అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం.భారత ప్రధాని నరేంద్ర మోడీ కి యూనియన్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కిలిరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవివనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కృతజ్ఞతలు తెలియజేసిన.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విద్యాపర్తిగా పేరొందిన వనపర్తి కీర్తి కిరీటంల్లో కేంద్రీయ విద్యాలయం మరో కలిగితురాయిగా మారతుంది.వనపర్తి శాసనసభ్య తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి గారి అభ్యర్థన మేరకు.స్పందించిన కేంద్రీయ విద్యాలయ సంఘటన్ 03.10.2025 రోజున వనపర్తిలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు క్యాబినెట్లో ఆమోదం తెలిపింది.ఈ క్రమంలో నేడు అనగా 03.03.2026 ఈ రోజున వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో గల (యూత్ ట్రైనింగ్ సెంటర్ఎ్ౕజ లో కేంద్రీయ విద్యాలయ నిర్వహణకు పూర్తిస్థాయిలో అనుమతులు జారీ చేసింది.దీంతో 2026-27 విద్యా సంవత్సరం నుండి ్ౕజ లో విద్యాబోధన కొనసాగనుంది.ఈ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో నిరుపేద విద్యార్థులకు నాణ్యవంతమైన విద్య బోధన అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గం నియోజకవర్గం

విద్యాపరంగా క్రీడలపరంగా రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.



केंद्रीय विद्यालय संगठन
KENDRIYA VIDYALAYA SANGATHAN
Under Ministry of Education, Govt. of India
Head quarters, New Delhi
Website: www.kvsangathan.nic.in
Email: addl.com.admn@kvs.gov.in, Tel: 011- 26855532

Comp No.: 30810
F.No.11072-6(TELA)/2025-Admn.I/2274-94 दिनांक 03.03.2026

**OFFICE ORDER**

Kendriya Vidyalaya Sangathan vide office-order dated 03.10.2025, conveyed the approval of Government of India, for establishing 57 new Kendriya Vidyalayas under Civil/Defence Sector with the stipulation that the sponsoring authority concerned is required to transfer the identified demarcated land and also to give possession of the temporary accommodation to KVS prior to opening of the new Kendriya Vidyalaya. **Kendriya Vidyalaya Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana in Parliamentary Constituency- Nagarkurnool** is one of the 57 new Kendriya Vidyalayas sanctioned in October 2025.

Since the land in the matter of this Kendriya Vidyalaya has been transferred by the Sponsoring Authority in favour of Kendriya Vidyalaya Sangathan and temporary accommodation has been found suitable, sanction is hereby conveyed to start a new Kendriya Vidyalaya under Civil Sector with effect from the session 2026-27 at the following location:

| S. No. | Name of Kendriya Vidyalaya | Kendriya Vidyalaya will be made functional during Academic Year 2026-27 at: |
|---|---|---|
| 1. | Kendriya Vidyalaya, Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana | Government Youth Training Center (YTC) Building, Rajapeta Village, Mandal & Distt. Wanaparthy, Telangana-509381 |

The above Vidyalaya will start functioning from Balvatika I to III, class I to V (single section in each class) and thereafter will grow consequently based on feasibility as per approval.

The admission process may be completed according to the schedule of admission prescribed for the academic year 2026-27 after completion of all pending formalities of taking over of land and temporary accommodation.

(Deepesh Gehlot)
Additional Commissioner (Admn.)



# షార్ట్ వీడియో పోటీల విజేతలకు వండర్లా ఉచిత కూపన్ల పంపిణీ: సీపీ రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా వేదికగా నిర్వహించిన మొదటి విడత ఆన్‌లైన్ షార్ట్ వీడియోల పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ చేతుల మీదుగా బహుమతులు అందజేసిన విషయం తెలిసిందే.. విజేతలకు 1వ, 2వ మరియు 3వ బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

సిద్దిపేట పోలీసులు రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమానికి ఆకర్షితులైన ప్రముఖ వినోద సంస్థ వండర్లా, విజేతలకు ఉచిత ప్రవేశ కూపన్లను స్పాన్సర్ చేసింది. సీపీ సమక్షంలో ఈ కూపన్లను విజేతలకు పంపిణీ చేయడం జరిగింది.షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ప్రారంభం:మొదటి విడతకు వచ్చిన అనూహ్య స్పందనతో, ఇప్పుడు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షార్ట్ వీడియో కాంటెస్ట్ 2.0 ను ప్రారంభించడం జరిగింది. సమాజంలో చైతన్యం నింపేందుకు యువత, కంటెంట్ క్రియేటర్లు మరియు ఇన్ఫ్లుయెన్సర్లు ఈ పోటీలో పాల్గొనాలని సీపీ పిలుపునిచ్చారు.
పోటీ అంశాలు: సైబర్ నేరాలపై అవగాహన,
మహిళల భద్రత మరియు వేధింపుల నిరోధం,
ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన,
ఈవ్ టీజింగ్ నిరోధం
మాదక ద్రవ్యాల నిర్మూలన,
సామాజిక బాధ్యతతో కూడిన వీడియోలను రూపొందించి,
సోషల్ మీడియాలో మా అధికారిక ఖాతాలను ట్యాగ్ చేయండి. ప్రతిభావంతులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించబడతాయి.
యువత తమ సృజనాత్మకతతో సమాజ మార్పులో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరడమైనది రష్మీ పెరుమాళ్ పోలీస్ కమిషనర్ సిద్దిపేట అన్నారు.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!



**ఉదయం న్యూస్**

రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

**సమస్యలు:**

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.




# హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా,ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్,ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు.
వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమ్ఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా..దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి, బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 25 వేల బోగస్ ఉద్యోగుల కుంభకోణం బయటపడింది?

## ఫోరెన్సిక్ ఆడిట్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలని స్పష్టం.రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉద్యోగాల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులను ఉన్నట్లుగా చూపించి, నెలనెలా జీతాలు తీసుకున్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఆర్థిక శాఖకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.ఆధార్ లింకేజీతో బయటపడిన మోసం,ప్రభుత్వం చేపట్టిన ఆధార్ లింకేజీ ప్రక్రియలో ఈ భారీ అక్రమం బయటపడింది. ఉద్యోగుల పేర్లతో జీతాలు డ్రా చేస్తున్నా, వాస్తవానికి ఆ వ్యక్తులు ఉద్యోగంలో లేరని గుర్తించారు. గత పదేళ్లుగా ఈ మోసం కొనసాగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ కుంభకోణం వల్ల ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు.అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై కేసులు:బోగస్ ఉద్యోగుల పేర్లతో జీతాలు పొందిన అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం స్పష్టంగా ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన వారిని ఏ మాత్రం వదిలిపెట్టబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశాలు:ఈ మొత్తం వ్యవహారంపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఆర్థిక శాఖకు ఆదేశించారు. అక్రమ చెల్లింపులు ఎలా జరిగాయి? ఎవరెవరు దీనిలో భాగస్వాములయ్యారు? ఎంత మేర నష్టం జరిగింది? అనే అంశాలను లోతుగా పరిశీలించనున్నారు.

లోతైన విచారణకు సిద్ధం:సీఎం రేవంత్ రెడ్డి ఈ ఘటనను అత్యంత గంభీరంగా పరిగణించి, పూర్తి స్థాయి విచారణ జరిపి దోషులను చట్టపరంగా శిక్షించాలనే సంకల్పంతో ఉన్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏ మాత్రం సహించబోమని స్పష్టం చేశారు.

ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపగా, ప్రజల్లో కూడా ఆగ్రహం వ్యక్తమవుతోంది ఫోరెన్సిక్ ఆడిట్ అనంతరం మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# ప్రవాస ఆంధ్రులకు ప్రభుత్వం పూర్తి రక్షణ

**రాయచోటి, మార్చి 04: (ఉదయం ప్రతినిధి)**



ప్రవాస ఆంధ్రుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తరపునుంచి పూర్తి సహాయం అందిస్తున్నా మనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు బుధవారం రాంప్రసాద్ రెడ్డి ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణంపై అక్కడి పరిస్థితుల గురించి తెలుగు ప్రజల కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి విలేకరుల సమావేశంలో విపులంగా వివరించారు .గల్ఫ్ దేశాల్లో ఎక్కువగా అన్నమయ్య జిల్లా నుండి ఉన్నారు, ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.గల్ఫ్ దేశాల్లో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు.ఏపీ ఎన్ ఆర్ డి ఎస్ లో ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలిక వసతి, భద్రత, తక్షణ న్యాయ సహాయం, అందిస్తామనీ తెలిపారు.ఢిల్లీలో ఆంధ్ర భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు.ఏపీ లో కూడా 24 గంటల కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని మంత్రి వెల్లడి. ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయి సహకారం అందిస్తామని మంత్రి భరోసా. సమస్యలు ఎదురైతే వెంటనే హెల్ప్‌లైన్‌ను : 0863-2340678 వాట్సాప్: 091 85000 27678 ఇమెయిల్: ప్టవశ్రీజూశ్రీఅవఘుజూఅతీం.ఎశీఎ సంప్రదించాలని మంత్రి సూచించారు.పేదల సొంతింటి కల నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వంలిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మా కూటమి ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోందిఈ ఏడాది లక్షలాది కుటుంబాలకు గృహ ప్రవేశ భాగ్యాన్ని కల్పించడమే మా లక్ష్యం.క్రీడలు,యువజన సేవలకు రూ. 144.03 కోట్లు మంజూరు కోరుతూ సభలో ప్రతిపాదన.2026--27 ఆర్థిక సంవత్సరానికి డిమాండ్ నం.15 కింద నిధుల అనుమతి కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిరాష్ట్ర శాసనసభలో గౌరవ స్పీకర్ గారిని ఉద్దేశించి క్రీడలు, యువజన సేవల శాఖకు సంబంధించి 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ. 144,03,83,000/- నిధులు మంజూరు చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారికంగా ప్రతిపాదించారు. డిమాండ్ నం.15 కింద ఈ నిధులను క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, యువజన కార్యక్రమాల విస్తరణ, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి అంశాలకు వినియోగించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధి, యువత సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు.క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్.తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు.

ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం అనంతరాజపురం (లక్ష్మీపాలెం)లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం కార్యక్రమాలకు ఉత్సవ కమిటీ సభ్యుల, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మంగళ వాయిద్యాలతో వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా స్వాగతం పలికారు.సూర్యనారాయణ రెడ్డి గారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఆలయ చైర్మన్ సంజీవ్ కుమార్ ,కమిటీ సభ్యుల ఌ గ్రామస్తుల అభ్యర్థన మేరకు నూతనంగా తయారుచేసిన స్వామివారి రథానికి సంబంధించి నూతన షెడ్డు నిర్మించాలని కోరారు.వెంటనే స్పందించిసూర్యనారాయణ రెడ్డి గారు తన సొంత నిధులతో షెడ్డు నిర్మిస్తానని కమిటీ సభ్యులకిఌస్థానిక ప్రజలు కు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లక్ష్మీ పాలెం గ్రామస్తులు గానుగపెంట పెద్ద వేమయబుచ్చిరెడ్డి వెంకటరత్నం రెడ్డి చెంచాని చిన్న గురవయ్య,కాకాని నరసింహ ,పీరయ్య,నల్లి నరసింహులు,సంపతి వెంకటసుబ్బయ్య,అనంతరాజపురం యూత్, ఆలయ కమిటీ తోపాటు చెరుకూరి రవికుమార్ ,

పరిటాల వెంకటసుబ్బయ్య, అరవ శ్రీనివాసులు రెడ్డి. బీరం జయరాంరెడ్డి ,

కొంకుల రాంబాబు, బి కోడూరు రమణారెడ్డి.12 వ వార్డు కౌన్సిలర్ కృష్ణ యాదవ్.కాల్వపల్లి వీరారెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి.కుంకుల వెంకటరమణ,అశోక్ కుమార్,తోట రాము, మాచుపల్లి కృష్ణారెడ్డి , సమరసింహారెడ్డి, కుడుముల చిన్నపరెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి, సుబ్బరాయుడు యాదవ్, సాంబశివారెడ్డి విద్యానగర్,బైసాని శివరామిరెడ్డి,రామకృష్ణారెడ్డి కమలకూరుఉప్పత్తి సుబ్బారెడ్డి, మర్రెడ్డి నవీన్ రెడ్డి,కొమ్మూరు గురుప్రసాద్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులుతదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలం మున్నెల్లి గ్రామ సమీపాన సగిలేరు నది ఒడ్డున వెలసిన శ్రీ మహంకాళీ (అంకాళమ్మ) అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల మూడవ రోజు కలశస్థాపన అలంకారంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకుని వేద పండితులు మరియు ఆలయ కమిటీ సభ్యుల చేత పూలమాలలతో ఘనంగా సత్కారం పొందారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ టెంకాయ కొట్టి శుభారంభం చేయగా, ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని, సంప్రదాయాలను తదుపరి తరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం తనకు పవిత్ర ఆనవాయితీగా మారిందని ఎమ్మెల్సీ గారు పేర్కొని, అమ్మవారి కటాక్షం గ్రామ ప్రజలందరిపై ఉండి శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, ఆలయ ధర్మకర్త ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాల కొండయ్య, పెసల గణేష్, చెన్నకేశవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాణి బాలసుబ్రమణ్యం శిల్పాశాలను సందర్శించిన మాజీ తెలంగాణ స్పీకర్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



రాతి శిల్పకళ ఖండాలకు పుట్టినిల్లు ఆళ్లగడ్డ అని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలో రాతి శిల్పకళలకు నిలయమైన శ్రీ వాణి బాలసుబ్రమణ్య శిల్పకళ మందిరాన్ని తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదనాచారి సందర్శించి శిల్పి. బాలసుబ్రమణ్యచార్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలసుబ్రమణ్యమాచార్యులు తెలంగాణలోని యాదాద్రి నిర్మాణంలో ఎన్నో అద్భుతమైన శిల్ప ఖండాలను చక్కగా తీర్చిదిద్ది దేవతామూర్తుల విగ్రహాలను, దేవాలయ నిర్మాణ నమూనాల శిల్పకళా ఖండాలను అందించి యాదాద్రి నిర్మాణంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆళ్లగడ్డలోని తన శిల్పాశాలలో శిల్పకళ నైపుణ్యంతో నిర్విరామంగా శ్రమించి భద్రాద్రి రామయ్య ఆలయా నిర్మాణాన్ని అమెరికాలోని అట్లాంటా నగరంలో త్వరలోనే ప్రతిష్టించేందుకు సన్నాహాలు చేయటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ శిల్పుల ఖ్యాతి కి వాణి బాలసుబ్రమణ్యమాచార్యులుబాలు మరింత వన్నె తెచ్చారని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఆళ్లగడ్డ శిల్పుల ఘనత భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా విస్తరించటంవాణి బాలసుబ్రహ్మణ్యంబాలు శిల్పకళ నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయమని వాటిని కాపాడుకొని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఆళ్లగడ్డలో శిల్పకళ నైపుణ్యం మహా అద్భుతంగా ఉందని అమెరికా దేశముందు అట్లాంట మహానగరంలో ప్రతిష్టించేందుకు తయారుచేసిన రామాలయ నిర్మాణ శిల్పకళాఖండాల దేవాలయ నమూనాను సందర్శించి బాలు గారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మధుసూద నాచారి గారిని బాలసుబ్రహ్మణ్యం ఆచార్యులబాలుకుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్ కుమార్, విశ్వకర్మ డాక్టర్ కృష్ణమాచారి, దూరుగడ్డ బాలమురళీఆ చారి, జయ కృష్ణమాచారి యోగేంద్ర ఆచారి జక్కనాచారి స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం కుంభగిరి గ్రామ వాస్తవ్యులు శ్రీ రొండ రఘురామిరెడ్డి చంద్రమ్మ జేష్ఠ పుత్రుడు శ్రీనివాస్ రెడ్డిస్రవంతి వివాహం కార్యక్రమంలో భాగంగా బుధవారం వారి నివాసానికి వెళ్లినూతన వధూవరులను ఆశీర్వదించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబులాపురం రాజశేఖర్,మాజీ బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు,అరవ శ్రీనివాస రెడ్డి, అట్లూరు మండలం ఇంచార్జి ఎంపీపీ పోతిరెడ్డి రెడ్డియ్య,బద్వేలు మండల మాజీ అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి,రాజా శేఖర రెడ్డి,బోవిళ్ళ నరసింహ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి,మాచుపల్లె కృష్ణా రెడ్డి ,చిన్నప్ప రెడ్డి,సమర సింహ రెడ్డి,గురు ప్రసాద్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి కమలకూరు, ఉపతి సుబ్బారెడ్డి,గోపి రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,శ్రీను, పలువురు పాల్గొన్నారు

# ఏపీయూడబ్ల్యూజే,ఐజేయు ప్లీనరీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఈనెల 14,15,16వ తేదీలలో వరుసగా మూడు రోజులు పాటు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పాత్రికేయులకు సంబంధించి ఏపీయూడబ్ల్యూజే,ఐజేయు ప్లీనరీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని,ఈ మహాసభలలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ కు సంబంధించిన పాత్రికేయ మిత్రులందరు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీయూడబ్ల్యూజే మండల గౌరవ అధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి,అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి ఇమాములు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం రోజున వారు మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐజేయు ప్లీనరీ రాష్ట్ర మహాసభలలో అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని,అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన పాత్రికేయ సంఘాలకు సంబంధించిన కీలక నేతలు కూడా హాజరవుతారన్నారు.తద్వారా పాత్రికేయ మిత్రులు ఏపీయూడబ్ల్యూజే,ఐజేయు రాష్ట్ర మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,గౌరవ సలహాదారుడు రాజు,ఉపాధ్యక్షుడు శేఖర్ బాబు,సహాయ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, కోశాధికారి భార్గవ్,కమిటీ సభ్యులు హనుమంతు,లక్ష్మన్న,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేం నరేందర్‌కు రాజ్యసభ-రేవంత్ మాట నెగ్గుతుందా?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో జరగనున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. శాసనసభలో ఉన్న బలాబలాల దృష్ట్యా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పోటీకి దిగినా దిగకపోయినా ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ వశం కావడం ఖాయం. అయితే, ఈ సులభమైన విజయం కంటే, పార్టీలో ఈ సీట్ల కోసం సాగుతున్న అంతర్గత పోటీ ఇప్పుడు పెద్ద చర్చగా మారింది. కేవలం రెండు స్థానాల కోసం ఏకంగా 16 మంది సీనియర్ నేతలు రేసులో ఉండటం కాంగ్రెస్ హైకమాండ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాలుగా మారింది..

రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ రెండు స్థానాల్లో ఒకటి ఖచ్చితంగా హైకమాండ్ కోటా కింద ఢిల్లీ నేతలకు కేటాయించే అవకాశం ఉంది. జాతీయ స్థాయిలో పార్టీ అవసరాల దృష్ట్యా ఏఐసీసీ ముఖ్య నేతలను ఇక్కడి నుంచి పెద్దల సభకు పంపవచ్చని చర్చ జరుగుతోంది. ఇక మిగిలిన ఒక్క స్థానంపైనే రాష్ట్ర నేతలందరి కన్ను పడింది.ఈ రెండో సీటును తన ముఖ్యమంత్రి కోటా కింద తనకు అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డికి ఇప్పించుకోవాలని రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

వేంకు న్యాయం చేయాలని రేవంత్ పట్టుదల..

వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభకు పంపడం రేవంత్ రెడ్డికి ఒక రాజకీయ అవసరంగా కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటి నుంచి వేం ఆయనకు అత్యంత నమ్మకస్తుడైన సహచరుడిగా, వ్యూహకర్తగా ఉంటూ వస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రికి సలహాదారుగా ఉన్న వేంకు పార్లమెంటు సభ్యత్వం కల్పించడం ద్వారా, తన మాట కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద ఎంత బలంగా ఉందో చాటిచెప్పాలని రేవంత్ భావిస్తున్నారు. వేం నరేందర్ రెడ్డికి సీటు సాధించుకోగలిగితే, రేవంత్ రెడ్డి పలుకుబడి గట్టిగానే ఉందని, పార్టీలో ఆయన అప్రహతిహత నాయకత్వం కొనసాగుతోందని సంకేతాలు వెళ్తాయి.

హైకమాండ్ ఆలోచన ఏమిటో?

ఈ ప్రయత్నం అంత సులభంగా సాగేలా లేదు. పార్టీ కోసం దశాబ్దాలుగా పని చేస్తున్న సీనియర్ నేతలు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ సమతుల్యత వంటి అంశాలను హైకమాండ్ పరిగణనలోకి తీసుకుంటే వేం ఎంపికపై సందిగ్ధత నెలకొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి తన విజ్ఞప్తిని ఢిల్లీ స్థాయిలో ఎలా ఒప్పిస్తారో, అందరినీ కాదని తన అనుచరుడికి పట్టం కట్టించుకోగలరో లేదో వేచి చూడాలి. ఈ నియామకం రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి , హైకమాండ్ వద్ద ఆయనకున్న క్రెడిబిలిటీకి ఒక లిట్మస్ టెస్టుగా మారనుంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పురపాలక సంఘం చైర్ పర్సన్ పదవికి డాక్టర్ మారూఫ్ ఆసియా రాజీనామా

ఆత్మకూరు ఉదయం న్యూస్



ఆత్మకూరు పురపాలక సంఘం చైర్ పర్సన్ పదవికి డాక్టర్ మారుఫ్ ఆసియా రాజీనామా. డాక్టర్ మారుఫ్ ఆసియా స్వయంగా వైద్యురాలు కావడం, ఆమెకు వైద్యురాలుగా ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం దక్కడంతో ఆమె ఈ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మారుఫ్ ఆసియా మాట్లాడుతూ ఐదేళ్లపాటు తనను ఆదరించిన ప్రజలకు, ఎమ్మెల్యేలకు, కౌన్సిలర్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఐదేళ్ల పదవీ కాలంలో దాదాపు రూ.22 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు ఆమె విలేకరులతో స్పష్టం చేశారు.

# ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గురించి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, సిసి రోడ్లు, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షించారు. అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈజీఎస్ పనులు పూర్తి చేసి ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ 15 రోజులు అత్యంత కీలకం అని ఆయా నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం రోజు వారిగా ప్రోగ్రెస్ తీసుకురావాలని ఆయా స్థాయిలో నిర్మాణం పూర్తి కాగానే మాస్టర్ జెనరేట్ చేసుకుని అప్లోడ్ చెయ్యాలని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం, మండలం, గ్రామం వారిగా ప్రారంభాలకు సిద్ధం చెయ్యాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవి, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మంత్రి-పొన్నం ప్రభాకర్ కౌంటర్?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని ఆశించడం ఒక రాజకీయ పార్టీ గా మా హక్కు.ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఎవరికి దక్కాలో నిర్ణయించేది బండి సంజయ్ కాదు, మరో వ్యక్తి కాదు, ప్రజలే న్యాయ నిర్ణేతలు..ప్రజాస్వామ్యంలో పదవులు శాశ్వతం కావు. అవి ప్రజల విశ్వాసంపై ఆధారపడి ఉంటాయి.

ఈ దేశానికి పట్టిన గ్రహణం ఎవరో ప్రజలకు తెలుసు. గత 12 ఏళ్లుగా ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. దేశాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి తమాషా చూస్తున్నారు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మీరా మాట్లాడేది?
మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన వ్యవస్థలు అస్తవ్యస్థంగా మారింది ప్రభుత్వ రంగ సంస్థలు తెగనమ్ముతున్నారు.
ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి పేదలను ఆదుకునే ప్రయత్నం చేయలేదు,
విద్వేషాన్ని రెచ్చగొట్టి మైనార్టీ లను అణగారిన వర్గాలను బూచిగా చూపి మీరు అధికారాన్ని చెలాయిస్తున్నారు నిత్యం మతవిద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారు.
కేంద్ర దర్యాప్తు సంస్థలను ఈడి సీబీఐ కేసులతో విపక్ష ప్రభుత్వాలను కూలుస్తు ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రాజకీయం మీది
దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజలకు ఐక్యతను చాటి మీ ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తున్న రాహుల్ గాంధీ గారిని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మిస్తే మీ ముఖం మీదే పడుతుంది ఆ వాస్తవాన్ని బండి సంజయ్ తెలుసుకోవాలి.
రెండు సార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయి తెలంగాణ కు ప్రత్యేక నిధులు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్ మీ వ్యవహారశైలి మార్చుకోవాలి.

# ఎస్సై దిలీప్ కుమార్ కి గ్రామస్తులు అభినందనలు

హొలగుంద ఉదయం న్యూస్



మండల వందవగాలి గ్రామ శ్రీ రుక్మిణీ పాండురంగ దేవస్థానం నందు 30-10-2025 రాత్రి సమయంలో రుక్మిణీ అమ్మవారి తాళి బొట్టు, 2 పెద్ద గంటలు దొంగతనం జరిగినది.హొలగుంద పోలీసు స్టేషన్ ఎస్సైదిలీప్ కుమార్ సర్ గారికి కంప్లైంట్ ఇవ్వగా, ఎస్సై దిలీప్ కుమార్ సర్ మరియు పోలీసు సిబ్బంది దొంగలను పట్టుకుని ? 40000/- గల నగదు మొత్తని శ్రీ రుక్మిణీ పాండురంగ దేవస్థానం పూజారి దాసరి విజయ్ కుమార్ మరియు సర్పంచ్ శేషన్న, బొంపల్లి నాగప్ప,. ఆంజనేయ, .ఈరలింగా,మంజునాథ, మల్లప్ప గ్రామ బుధవారం పెద్దల సమక్షంలో ? 40000వెలు ఇవ్వడం జరిగిందని. గ్రామస్తులు పోలీస్ అధికారులను వందవాగాలి గ్రామస్తులు అభినందించారు

# వనపర్తి జిల్లా 28వ వార్డులో ముస్లిం సోదరులకు బిర్యానీ పొట్లాలు ఇచ్చిన 28 వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో రంజాన్ మాసం సందర్భంగా వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి ముస్లిం సోదరులకు బిర్యాని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైనారిటీ నాయకులు అక్తర్ , మాజీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు కమర్మియా అనీష్ , బాబా ఆర్టిఏ మెంబర్ జహంగీర్ , ఆసిఫ్ వసీం , ఇర్ఫాన్ యూత్ వార్డు అధ్యక్షుడు నిరంజన్ కార్తీక్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# ముగిసిన హోళీ వేడుకలు.





హోళగుంద ఉదయం న్యూస్:



మండల కేంద్రంలో బుధవారం స్థానిక శ్రీ ఉరవకొండ మహస్వామి మఠం వద్ద హోళీ వేడుకలు ఘనంగా ముగిశాయి.గత 6 రోజుల పాటు యువకులు,పెద్దలు వివిధ హాస్య సన్నివేశాలను వేసి ప్రజలను కడుపుబ్బ నవ్వించారు. హోళీ వేడుకలు చివరి రోజుల్లో భాగంగా కామన్న శవం ఊరేగింపు,కామన్నకు మరల పునర్జన్మ రావడంతో పెళ్లి కొడుకు...పెళ్లి కూతురు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఇందుల్లో భాగంగా యువకులు,పెద్దలు అనే తేడా లేకుండా ఆందోత్సవంలో రంగులు పూసుకుంటు కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగించారు.అలాగే ఈ సందర్భంగా అక్కడి ప్రజలు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మరియు వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే మత్య లింగం తనయుడు వివాహ రిసెప్షన్ హాజరైన వైయస్ జగన్

(అరకులోయ ఉదయం న్యూస్ )



అల్లూరి సీతారామరాజు అరకు నియోజకవర్గ మండల కేంద్రంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం తనయుడు రేగం చాణుక్య అశ్విని వివాహ రిసెప్షన్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ సిపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు తంగులగూడ కళ్యాణ వేదిక చేరుకొని చాణుక్య అశ్వని వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకతోభారీ స్థాయి లో జన సంద్రం భారీ సంఖ్యలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానూలు తరలి
వచ్చారు జగన్నన కారు వెంట పరిగెడుతూ జగన్నన ఘన స్వాగతం పలికారు అభిమానులు పోలీస్ శాఖ గట్టి భద్రత ఏర్పాటు చేశారు గుడివాడ అమర్నాథ్ పిడకల రాజన్నదొర ఉమ్మడి విశాఖ జిల్లా చైల్డ్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాజీ ఎమ్మెల్యే హైమావతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా ?




వరుస యుద్దాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అప్ఘనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుంటున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ

పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం.
అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్దాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.




# షాక్ ఆటగాళ్లకు ఫైన్ వేసిన పీసీబీ!

2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా నిరాశపరిచింది. దీని పరిణామాలు ఆటగాళ్లపై గట్టిగానే ఉంటోంది. పాకిస్తాన్ జట్టు పేలవమైన ప్రదర్శనకు సంబంధించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కఠిన చర్యలు తీసుకుంది. ప్రతి ఆటగాడికి జరిమానా విధించాలని పీసీబీ నిర్ణయించింది. పాకిస్తాన్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన తర్వాత ఈ శిక్ష వేశారు. ఇందులో ప్రత్యేకత ఏమిటంటే, పీసీబీ స్వయంగా ఆటగాళ్ల నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేస్తుంది, ఇది చాలా ఆశ్చర్యకరమైన నిర్ణయంగా కూడా చెబుతున్నారు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 రౌండ్ నుంచి పాకిస్తాన్ నిష్క్రమించింది. పాకిస్తాన్ సెమీ-ఫైనల్‌కు చేరుకోలేకపోయిన వరుసగా ఇది నాల్గో ఐసీసీ టోర్నమెంట్. అందుకే పాకిస్తాన్ క్రికెట్ బోరుద కఠినమైన చర్యలు తీసుకుంది. మీడియా నివేదికల ప్రకారం, పీసీబీ ప్రతి ఆటగాడికి 5 మిలియన్ పాకిస్తానీ రూపాయలు (సుమారు 1.6 మిలియన్ భారతీయ రూపాయలు) జరిమానా విధించింది. ఈ జరిమానా ప్రపంచ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులందరికీ వర్తిస్తుంది. ముఖ్యంగా జట్టు ఇప్పటికే విమర్శలను ఎదుర్కొంటున్నందున, పాకిస్తాన్ క్రికెటర్లకు ఇది భారీ మొత్తం అని చెప్పవచ్చు. ఈ మొత్తాన్ని పీసీబీ స్వయంగా తిరిగి తీసుకోనుంది. ఆటగాళ్లు తమ జీతాలు, మ్యాచ్ ఫీజులు లేదా ఇతర చెల్లింపుల నుంచి తగ్గింపులను భరించాల్సి ఉంటుంది. శ్రీలంకలో జరిగిన టీ20 ప్రపంచ కప్2026 లో పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లు ఆడింది, కానీ దీనిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. వారు నెదర్లాండ్స్‌ను మూడు వికెట్ల తేడాతో ఓడించడం ద్వారా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అయితే, ఆ మ్యాచ్‌లో కూడా వారు తృటిలో ఓటమిని తప్పించుకున్నారు. ఆ తర్వాత వారు యూఎస్ఏ పై 32 పరుగుల తేడాతో గెలిచారు,

కానీ టీమ్ ఇండియాపై 61 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వారు ఏదో విధంగా సూపర్ 8లోకి ప్రవేశించారు.

అయితే, సూపర్ 8లలో వారి ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. వర్షం కారణంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ రద్దు అయిన తర్వాత, వారు ఇంగ్లాండ్ చేతిలో






# భారత్‌ను ఢీకొట్టనున్న ఇంగ్లాండ్

వె౦ు ద టి గ్రూప్ నుండి బ, ా ం ్ త ్ , దక్షిణాఫ్రికా రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్స్ చేరిన నాలుగు జట్లు

టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన నాలుగు జట్లు ఖరారయ్యాయి. ఆదివారం రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై భారత జట్టు 5 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఓపెనర్ సంజూ శాంసన్ 97 పరుగుల అజేయ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి, ఇండియాను సెమీఫైనల్‌కు చేర్చారు. సెమీఫైనల్‌లో చోటు దక్కించుకున్న నాలుగో జట్టు భారత్. భారత్‌తో పాటు ఫైనల్-4 బెర్త్ దక్కించుకున్న మిగిలిన మూడు జట్లు ఏవి, సెమీఫైనల్ మ్యాచ్‌లు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో వివరాలు ఇక్కడ తెలుసుకోండి.భారత్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు సెమీఫైనల్స్ చేరాయి. భారత్ కంటే ముందే దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌లో తమ స్థానాలను ఖరారు చేసుకున్నాయి. సూపర్-8లోని మొదటి గ్రూప్ నుండి భారత్, దక్షిణాఫ్రికా జట్టు సెమీస్ చేరగా, రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ తుది-4లో చోటు దక్కించుకున్నాయి. ఆసియా నుంచి చాలా దేశాలు టోర్నీ ఆడినా కేవలం భారత్ మాత్రమే సెమీఫైనల్స్ చేరుకోవడం విశేషం. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ తమ తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్ చేరుకున్నాయి. మార్చి 1న రాత్రి ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచులో ఇండియా ప్రత్యర్థి వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్ 4లో చోటు దక్కించుకుంది. ఇక సూపర్-8 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు శ్రీలంకను 65 పరుగులు లేదా అంతకంటే ఎక్కువ తేడాతో ఓడించలేకపోవడంతో న్యూజిలాండ్ సెమీఫైనల్స్ చేరిందని తెలిసిందే. 2026 టీ20 వరల్డ్ కప్ మొదటి సెమీఫైనల్ మ్యాచ్ మార్చి 4న దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇందులో విజేత తొలి ఫైనలిస్ట్ అవుతుంది. రెండో సెమీఫైనల్ మ్యాచ్ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది.

# భారత్- ఆఫ్ఘనిస్తాన్ మధ్య తొలిసారి వన్డే సిరీస్

2 దేశాల మధ్య ద్వైపాక్షిక వన్డే సిరీస్

3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూన్ 2026లో మొదలు

టి20 వరల్డ్ కప్ 2026 మ్యాచ్‌లతో టీమిండియా బిజీగా ఉన్న సమయంలో బీసీసీఐ మరో కొత్త సిరీస్ ప్రకటించింది. భారత క్రికెట్ అభిమానులకు ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 తర్వాత జూన్ నెలలో భారత జట్టు తన సొంత గడ్డపై ఒక కొత్త సవాలుకు సిద్ధం కానుంది. భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడబోతోంది. అయితే ఇది సాధారణ సిరీస్ మాత్రం కాదు. ఆ జట్టుకు గుర్తుండిపోయే మెమరీ ఇది. ఇది రెండు దేశాల మధ్య తొలి వన్డే సిరీస్ కావడంతో అఫ్గాన్ జట్టుకు ప్రాధాన్యత సంతరించుకుంది.టీమిండియా ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్‌తో ఐసీసీ టోర్నమెంట్లు, ఆసియా కప్ వంటి పెద్ద వేదికలపై వన్డే మ్యాచ్‌లు ఆడింది. కానీ 2 దేశాల మధ్య ఇప్పటి వరకు ఒక్క ద్వైపాక్షిక వన్డే సిరీస్ కూడా జరగలేదు. అందుకే జూన్ 2026లో జరగనున్న ఈ 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ చరిత్రలో మొదటిసారిగా నమోదు కానుంది.ఈ పర్యటన ఏకైక టెస్ట్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. చండీగఢ్‌లో జూన్ 6 నుండి జూన్ 10 మధ్య రెండు జట్లు తొలి జట్టులో తలపడనున్నాయి. భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఇది ??రెండవ టెస్ట్ మ్యాచ్ మాత్రమే. అంతకుముందు రెండు జట్ల మధ్య 2018లో కేవలం ఒకే ఒక టెస్ట్ జరిగింది. 2018లో జరిగిన ఆ టెస్ట్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ చరిత్రలో మొట్టమొదటి టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. ఈ టెస్ట్ మ్యాచ్ తర్వాత జూన్ 14 నుండి భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య చారిత్రాత్మక వన్డే సిరీస్ కూడా జరగనుంది. దీని మొదటి మ్యాచ్ ధర్మశాలలో జరగనుండగా, రెండవ మ్యాచ్ లక్నో వేదికగా, మూడవ మ్యాచ్ చెన్నైలో నిర్వహించనున్నారు. ప్రపంచంలోని బలమైన జట్లలో ఒకటైన భారత్‌తో వారి స్వదేశంలో ఆడే అవకాశం రావడం ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లకు పెద్ద పరీక్షగా మారవచ్చు. కానీ వారికి ఇలాంటి సిరీస్ లు రావడం ఆఫ్ఘన్ క్రికెట్‌కు మేలు చేస్తుంది.మరోవైపు ఇండియాకు ఈ సిరీస్ 2027 వన్డే వరల్డ్ కప్ సన్నాహాల దిశగా మొదటి అడుగుగా భావిస్తున్నారు. స్వదేశంలో కొత్త వ్యూహాలను, ఆటగాళ్లను పరీక్షించడానికి ఇది ఒక మంచి అవకాశం కానుంది. ఈ సిరీస్‌లో భారత జట్టు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు తిరిగి జట్టుతో చేరతారు. మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్



# అభిషేక్ శర్మ ఫామ్ పై అనిల్ కుంబ్లే ఆందోళన

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. సెమీఫైనల్ బెర్తులు ఖరారైన వేళ టీమిండియాలో ఒకే ఒక్కడి ఫామ్ ఇప్పుడు సెలక్టర్లకు, అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అతడే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. ఐపీఎల్‌లో పరుగుల వరద పారించి, సిక్సర్ల కింగ్‌గా పేరు తెచ్చుకున్న ఈ కుర్రాడు.. మెగా టోర్నీలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన చావోరేవో తేల్చుకోవాల్సిన సూపర్ 8 మ్యాచ్‌లో కూడా అభిషేక్ చేతులెత్తేశాడు. 11 బంతుల్లో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరడం గిల్ సేనలో చర్చకు దారితీసింది. అభిషేక్ శర్మకు ఈ టోర్నీ ఒక పీడకలలా మారింది. గ్రూప్ స్టేజీలో ఆడిన మూడు మ్యాచుల్లో వరుసగా మూడు సార్లు డకౌట్ (0, 0, 0) అయి చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. కేవలం జింబాబ్వేపై ఒక హాఫ్ సెంచరీ మినహా, మిగిలిన ఆరు మ్యాచుల్లో కలిపి అతడు చేసింది కేవలం 80 పరుగులు మాత్రమే. ఈ గణాంకాలు చూస్తుంటే ఒక ఓపెనర్‌గా అతడు ఏ స్థాయిలో విఫలమయ్యాడో అర్థం చేసుకోవచ్చు. మార్చి 5న ముంబైలో ఇంగ్లాండ్‌తో జరిగే సెమీఫైనల్ ముందే అభిషేక్ ఫామ్ లేమి భారత్‌ను టెన్షన్ పెడుతోంది.

# అభిషేక్ త్వరగా అవుటవ్వడమే మంచిదైంది..



టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది. జింబాబ్వేపై మెరుపు హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన సూపర్ 8 పోరులో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌లోనే కాదు, ఫీల్డింగ్‌లో కూడా అభిషేక్ రెండు ఈజీ క్యాచ్‌లను చేజార్చి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. అయితే అతడి వైఫల్యంపై టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిషేక్ శర్మ త్వరగా అవుట్ అవ్వడం టీమిండియాకే మేలు చేసిందని నాయర్ అనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా ఏ కోచ్ అయినా తన ఆటగాడు అవుట్ అయితే బాధపడతాడు, కానీ నాయర్ మాత్రం అభిషేక్ శర్మ అవుట్ అవ్వడాన్ని సానుకూల కోణంలో చూశారు. టీ20 క్రికెట్ అనేది కేవలం ఎక్కువ పరుగులు చేయడం మాత్రమే కాదు, తక్కువ బంతుల్లో ఎక్కువ ఇంపాక్ట్ చూపించడం అని ఆయన అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 11 బంతులు ఆడి కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు క్లీన్ హిట్టింగ్ చేయలేక స్ట్రగుల్ అవుతున్నట్లు కనిపించింది. ఒకవేళ అభిషేక్ అలాగే క్రీజులో ఉండి మరిన్ని బంతులు వృధా చేసి ఉంటే, రన్ రేట్ తగ్గిపోయేదని నాయర్ పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు లేదా బంతిని సరిగ్గా టైమ్ చేయలేనప్పుడు, త్వరగా అవుట్ అయిపోవడమే మంచిదని, దీనివల్ల తర్వాతి వచ్చే బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన వివరించారు. అభిషేక్ నాయర్ తన వాదనను సమర్థిస్తూ షాయ్ హోప్ ఉదాహరణను కూడా ప్రస్తావించారు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ పవర్‌ప్లే అంతా ఆడి ఆ తర్వాత అవుట్ అయ్యాడని, అది ఆ జట్టుకు నష్టం కలిగించిందని గుర్తు చేశారు. అదే రీతిలో అభిషేక్ శర్మ కూడా 9 బంతుల్లో 9 పరుగులు చేస్తున్నప్పుడు మరింత సమయం తీసుకోవాలని చూడకుండా, షాట్లు ఆడబోయి అవుట్ అవ్వడం సరైన నిర్ణయమేనని నాయర్ అన్నారు. దీనివల్ల సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లకు ఇన్నింగ్స్ నిర్మించడానికి తగినంత సమయం లభించిందని ఆయన విశ్లేషించారు. టీమిండియా గెలవాలంటే రన్ రేట్ పడిపోకుండా చూసుకోవడం ముఖ్యం కాబట్టి, అభిషేక్ శర్మ తన వికెట్ త్యాగం చేయడం జట్టుకే లాభం చేకూర్చిందని ఆయన చమత్కరించారు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ విఫలమైనప్పటికీ, టీమిండియాను సంజు శాంసన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు కేవలం 50 బంతుల్లోనే 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడికి తోడుగా తిలక్ వర్మ 27 పరుగుల కీలక సహకారం అందించగా, చివర్లో శివమ్ దూబే మెరుపులు మెరిపించాడు. ఒకవేళ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎక్కువ బంతులు ఆడి స్లోగా పరుగులు చేసి ఉంటే, లక్ష్యం మరింత కష్టమయ్యేదని అభిమానులు కూడా ఇప్పుడు నాయర్ మాటలతో ఏకీభవిస్తున్నారు. అయితే సెమీఫైనల్ వంటి పెద్ద మ్యాచుల్లో అభిషేక్ శర్మ తన సహజసిద్ధమైన దూకుడును ప్రదర్శించి, కనీసం పవర్‌ప్లేలో మెరుపులు మెరిపించాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఫీల్డింగ్ లోపాలు జట్టుకు ఆందోళన కలిగిస్తున్నాయి. వెస్టిండీస్ ఇన్నింగ్స్ సమయంలో రెండు లాలీపాప్ వంటి క్యాచ్‌లను జారవిడచడం చూస్తుంటే, అతడు మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు కనిపిస్తోంది. గిల్, సంజు శాంసన్ వంటి సీనియర్ ప్లేయర్లు ఒకవైపు రాణిస్తుంటే, యువ ఆటగాడైన అభిషేక్ పై ఒత్తిడి పెరగడం సహజమే. అయితే సెమీఫైనల్లో ఇంగ్లాండ్ వంటి బలమైన ప్రత్యర్థితో తలపడేటప్పుడు ఫీల్డింగ్ మిస్టేక్స్ చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కోచ్ గంభీర్ కూడా ఫీల్డింగ్ విషయంలో రాజీ పడకూడదని ఆటగాళ్లను హెచ్చరించిన నేపథ్యంలో, సెమీస్ నాటికి అభిషేక్ తన లోపాలను సరిదిద్దుకుంటాడని భావిస్తున్నారు. మొత్తానికి 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ పోరుకు సర్వం సిద్ధమైంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్-ఇంగ్లాండ్ తలపడనున్నాయి.

అభిషేక్ శర్మ తనను తాను నిరూపించుకోవడానికి ఇదొక సువర్ణావకాశం. ఒకవేళ ఇక్కడ కూడా విఫలమైతే, టీమిండియాలో అతడి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. నాయర్ అన్నట్లు వికెట్ త్యాగం చేయడం అప్పుడప్పుడు జట్టుకు మేలు చేయవచ్చు కానీ, ఒక ఓపెనర్‌గా జట్టుకు అదిరిపోయే ఆరంభం ఇవ్వడమే అతడి అసలు బాధ్యత. మరి వాంఖడే గడ్డపై ఈ యంగ్ సెన్సేషన్ పుంజుకుంటాడా? లేక తన పేలవ




# సంజూ శాంసన్.. కోహ్లీ, రోహిత్ రికార్డ్ బద్దలు!

టీమిండియా విధ్వంసకర బ్యాటర్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఛేజింగ్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన ఆటగాడిగా కూడా సంజూ శాంసన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల రికార్డులను సంజూ శాంసన్ అధిగమించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్‌తో కోల్‌కతా వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్)అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటి వరకు టీ20 ప్రపంచకప్ ఛేజింగ్‌లో టాప్ స్కోర్ కోహ్లీ పేరిట ఉండేది. అతను టీ20 ప్రపంచకప్ 2022లో పాకిస్థాన్‌పై, 2016 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై ఛేజింగ్‌లో 82 పరుగులు చేశాడు.సంజూ శాంసన్ తరహాలోనే ఈ రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ భారత్‌కు విజయాన్నందించాడు. తాజా మ్యాచ్‌లో సంజూ 97 పరుగులతో అజేయంగా నిలిచి కోహ్లీని వెనక్కినెట్టాడు. ఈ మ్యాచ్‌లో 16 బౌండరీలతో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన రోహిత్ శర్మ(15)ను రికార్డును అధిగమించాడు.రోహిత్ శర్మ 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై 7 ఫోర్లు, 8 సిక్సర్లతో 15 బౌండరీలు బాదగా.. సంజూ శాంసన్ తాజా ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 16 బౌండరీలు బాది హిట్ మ్యాన్‌ను అధిగమించాడు. సురేశ్ రైనా తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ కలిగిన రెండో భారత బ్యాటర్‌గా సంజూ శాంసన్ నిలిచాడు. 2010 టీ20 ప్రపంచకప్‌లో సురేష్ రైనా(60 బంతుల్లో 101) సౌతాఫ్రికాపై సెంచరీతో చెలరేగాడు. పొట్టి ప్రపంచకప్‌లో భారత్ తరఫున సెంచరీ బాదిన ఏకైక బ్యాటర్ కూడా సురేష్ రైనానే కావడం గమనార్హం.గురువారం వాంఖడే వేదికగా జరిగే సెమీఫైనల్లో ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. సంజూ శాంసన్ సూపర్ ఫామ్ నేపథ్యంలో అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు అనడానికి సంజూ శాంసన్ కెరీరే ఉదాహరణ. ఈ మెగా టోర్నీకి ముందు సంజూ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడ్డాడు. ఐదు మ్యాచ్‌లకు ఐదింటిలో విఫలమయ్యాడు. చివరకు తుది జట్టులో చోటు కోల్పోయాడు. కానీ అనూహ్యంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అసలు సిసలు మ్యాచ్‌లో సత్తా చాటాడు.



# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టించింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తో కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఆ సమాచారం ఆధారంగా తన నిఘా సామర్థ్యానికి సీఐఏ పదును పెట్టింది. తద్వారా.. ఖమేనీ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, తదుపరి అడుగుల గురించి మరింత కచ్చితత్వంతో అంచనాలు వేయగలిగే సత్తాను సాధించింది. ఖమేనీ కదలికలపై అత్యంత విశ్వసనీయ సమాచారాన్ని సీఐఏ.. ఇజ్రాయెల్‌తో పంచుకుంది. ఆ వెంటనే ఇంటెలిజెన్స్, సైనిక ప్రణాళికపై కసరత్తు మొదలైంది. ఖమేనీ భేటీ శనివారం సాయంత్రం ఉండొచ్చని తొలుత అమెరికా, ఇజ్రాయెల్ దళాలు భావించాయి. అయితే ఆ సమావేశం ఉదయమే జరుగుతున్నట్లు చివరి నిమిషంలో ఇజ్రాయెల్ నిఘా అధికారులకు సమాచారం అందింది. దీంతో శనివారం ఉదయమే టెహ్రాన్‌పై విరుచుకుపడాలని నిర్ణయించు కున్నారు. ఖమేనీపై దాడితో యుద్ధాన్ని ప్రారంభించాలని తీర్మానించుకున్నారు. పోరు మొదలయ్యాక ఆయన బంకర్‌లో తలదాచుకోవచ్చన్న భావనకు అమెరికా, ఇజ్రాయెల్‌లు వచ్చాయి. ఆ సమయంలో ఇరాన్ జాతీయ భద్రతా అధికారులు ఒక భవనంలో.. ఖమేనీ మరో భవనంలో ఉన్నారు. అయినా ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా

బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘొలామ్ హళసేన్ మొహ్సెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు.

1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తిరిఉగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.

## కువైట్‌లో కూలిన అమెరికన్ ఫైటర్ జెట్ తామే కూల్చామని ఇరాన్ ప్రకటన



కువైట్: అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్-15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇరాన్ ఒకేసారి ఇజ్రాయిల్, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులను ప్రయోగించడం ద్వారా తన దాడులను కొనసాగిస్తోంది. కువైట్ ఇంటిగ్రేటెడ్ పెట్రోలియం ఇండస్ట్రీస్ కంపెనీ సోమవారం విమానం శిథిలాలు మినా అల్ అహ్మది శుద్ధి కర్మాగారంలోకి పడ్డాయని ధృవీకరించింది. ఇద్దరు కార్మికులు గాయపడ్డారని కిపిక్ తెలిపింది. ఈ ప్రాంతంలో మోహరించిన ఎంఐఎం-104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయిందని అనుమానిస్తున్నారు. పేట్రియాట్ అనేది బాలిస్టిక్ క్షిపణులు, శత్రు

విమానాలను కూల్చివేసేందుకు సాధారణంగా ఉపయోగించే అధునాతన వ్యవస్థ. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా వైమానిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై కూడా క్షిపణి దాడులకు దిగింది. యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్ తదితర దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులు చేసింది. కాగా, సోమవారం శత్రు దేశానికి చెందిన ఓ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న ఒక ఎఫ్-15గ ÷ైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇరాన్ విడుదల చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. ఓ యుద్ధ విమానం మంటల్లో చిక్కుకుని నెమ్మదిగా కిందకు పడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ విమానం అమెరికాదా లేక ఇజ్రాయెల్‌దా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పైలట్లు ఇద్దరు పారాచూట్ల సాయంతో క్షేమంగా బయటపడినట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, ఈ యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తున్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రికత్తలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఇరాన్, అమెరికా మద్దతు కలిగిన ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు మూడో రోజుకు చేరుకున్నాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ప్రారంభించింది



## కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

**బాంబు దాడిలో ధ్వంసమైన గాంధీ ఆస్పత్రి**

**165కు చేరుకున్న పాఠశాల దాడి మృతులు**



టెహ్రాన్:అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ రోరింగ్ లయన్' లో భాగంగా సోమవారం తెల్లవారుజామున ఉత్తర టెహ్రాన్‌లో ఉన్న గాంధీ హాస్పిటల్ పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడిలో భవనం చాలా వరకు దెబ్బతింది. బాంబుల తాకిడికి కిటికీలు పగిలిపోయి, వార్డుల నిండా శిథిలాలు పేరుకుపోయాయి. దట్టమైన పొగలు వెలువడటంతో హాస్పిటల్ లో ఉన్న రోగులు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ రాజధాని టెహ్రాన్ యుద్ధ జ్వాలలతో అట్టుడుకుతోంది. ఓ వైపు బాంబు దాడులు జరుగుతున్నా నర్సులు తమ ప్రాణాలకు తెగించి ఇన్సులేటర్లలో ఉన్న నవజాత శిశువులను, ఐసీయూలోని చిన్నపిల్లలను చేతులతో పట్టుకొని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనపై ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ టెడ్రోస్ అధనామ్ స్పందించారు. ఆసుపత్రులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు. ఇలాంటి దాడులను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇదిలావుంటే ఇరాన్‌లోని మినాబ్ ప్రావిన్స్‌లోని ఒక ప్రాథమిక పాఠశాలపై ఇజ్రాయిల్ దాడిలో మరణించిన వారి సంఖ్య 165కి పెరిగిందని ఇరాన్ మీడియా నివేదించింది. దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని మినాబ్‌లోని షాజారే తయ్యిబె బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఈ దాడి జరిగింది. 96 మంది గాయపడ్డారని ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ నివేదించింది. దాడి జరిగిన ప్రదేశంలో శోధన, రక్షణ చర్యలు ముగిశాయని మినాబ్ కౌంటీ గవర్నర్ తెలిపారు. బాలికల పాఠశాలపై దాడి వార్తలను ఇజ్రాయిల్ ఖండించింది. నివేదికలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ట్విట్టర్‌లో దాడికి సంబంధించిన ఫోటోను పంచుకున్నారు. ఇజ్రాయిల్, అమెరికా శనివారం ఇరాన్‌పై ఉమ్మడి దాడిని ప్రారంభించాయి. ఈ దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మరియు ఇతర సీనియర్ సైనిక అధికారులు మరణించారు.

# ఫస్ట్ లుక్..



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్ వచ్చేసింది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం అధికారికంగా విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.

విడుదలైన ఫస్ట్ లుక్‌లో సూర్య కళ్లద్దాలు ధరించి, ఓ చిన్నారిని ఎత్తుకుని ఎంతో ప్రేమగా కనిపిస్తున్నారు. బాధ్యతాయుతమైన తండ్రి పాత్రలో ఆయన లుక్ పరిపక్వంగా, భావోద్వేగభరితంగా ఉంది. సింపుల్‌గా ఉన్నప్పటికీ ఎమోషనల్ టచ్‌తో ఉన్న ఈ పోస్టర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ మూవీలో 'ప్రేమలు' చిత్రంతో పాప్యులర్ అయిన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు.

అలాగే, ఈ ప్రాజెక్ట్‌లో రాధికా శరత్ కుమార్, రవీనా టాండన్, భవాని శ్రే వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కుటుంబ నేపథ్యం, బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 'లక్కీ భాస్కర్' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ సినిమాపై తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని జులైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# ధైర్యం ఇచ్చే సినిమా



భిన్న పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈనెల 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరోయిన్, డైరెక్టర్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ,'తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్, ప్రియమణి నా విజన్‌ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. ఈ సినిమాతో మా నాన్నని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది.

సోషల్ మెసేజ్‌తో పాటు ఎంగేజింగ్‌గా, ఎంటర్టైనింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ టైం చూసినవారు ట్విస్ట్‌లను రివీల్ చేయకూడదని కోరుతున్నాను' అని అన్నారు. ''సరస్వతి' లాంటి కథ ఖచ్చితంగా చెప్పాలి. ఇందులో కొన్ని క్లిప్స్ చూశాను. ప్రేక్షకులు చాలా మంచి తీర్పు ఇస్తారని నమ్ముతున్నాను' అని హీరో శరత్ కుమార్ చెప్పారు.

# రీమేక్ కాదు...



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి దర్శకుడు హరీశ్ శంకర్ ఫుల్‌స్టాప్ పెట్టారు. ఈ సినిమా తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి'కి రీమేక్ అంటూ వస్తున్న ఊహాగానాలపై ఆయన ఘాటుగా స్పందించారు. తన సినిమా రీమేక్ కాదని స్పష్టం చేయడమే కాకుండా అసలు 'తెరి' చిత్రంలోనే తన 'గబ్బర్ సింగ్' సినిమాలోని ఓ సన్నివేశాన్ని కాపీ చేశారని ఆరోపించారు.

తాజాగా ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన హరీశ్ శంకర్, తాను రీమేక్ చేస్తే నిజాయతీగా ఒప్పుకుంటానని స్పష్టం చేశారు. "గబ్బర్ సింగ్ చిత్రానికి నేను 'మాటలు, మార్పులు, దర్శకత్వం' అని టైటిల్ కార్డ్ వేసుకున్నాను. బహుశా తెలుగు ఇండస్ట్రీలో అలా వేసుకున్న మొదటి వ్యక్తిని నేనే. ఆ టైటిల్ కార్డు చూసి రాజమౌళి గారు ఫోన్ చేసి మెచ్చుకున్నారు. అలాంటిది, 'ఉస్తాద్ భగత్ సింగ్' నిజంగా రీమేక్ అయితే 'కథ, మాటలు, దర్శకత్వం' అని ఎందుకు వేసుకుంటాను?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రీమేక్ ఆరోపణలను తిప్పికొడుతూ ఆయన ఓ ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. "గబ్బర్ సింగ్‌లో నేను పెట్టిన అంత్యాక్షరి ఎపిసోడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని 'తెరి'లో రౌడీలతో రైమ్స్ చెప్పించారు. నా సినిమాలోని సీన్‌ను వాళ్లు వాడుకుంటే, ఇప్పుడు ఆ సినిమానే నేను రీమేక్ చేస్తున్నానని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం?" అంటూ హరీశ్ శంకర్ అసహనం వ్యక్తం చేశారు. ఏ పోలీస్ కథలో అయినా హీరో సంఘ విద్రోహ శక్తులపై పోరాడతాడని, 'తెరి', 'టెంపర్' వంటి సినిమాలన్నీ ఆ కోవకే చెందుతాయని అన్నారు.పవన్ కల్యాణ్ కెరీర్‌లో 'గబ్బర్ సింగ్' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఈ కాంబోలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# అంటార్కిటికాలో

మహేష్ బాబు, ఎస్.ఎస్ రాజమౌళి క్రేజీ కాంబోలో వస్తున్న 'వారణాసి' చిత్రం షూటింగ్ తదుపరి షెడ్యూల్ గురించి అప్డేట్ వచ్చింది. ఈ గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్‌లో ప్రియాంక చోప్రా కీలక పాత్ర పోషిస్తోంది. పురాణాలు, సైన్స్ ఫిక్షన్ కలయికతో రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ప్రియాంక నటించిన 'ది బ్లఫ్' సినిమాను చూసిన మహేష్, రాజమౌళి సోషల్ మీడియాలో తమ రివ్యూ షేర్ చేసుకున్నారు. ఆమె నటనపై ప్రశంసలు కురిపించారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు, ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'వారణాసి'. దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం మేకింగ్ స్టేజ్ లో ఉన్న ఈ సినిమా కోసం యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఓ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్నారు. దానికి తగ్గట్టుగానే గతేడాది రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్డేట్ బయటకు వచ్చింది.

గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' తెరకెక్కుతోంది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ టైమ్ ట్రావెల్ జోనర్స్ కలయికలో సరికొత్త కథాంశంతో రూపొందిస్తున్నారు. ఓ సాహసికుడి ప్రపంచ యాత్రని పురాణాలతో ముడిపెడుతూ, త్రేతాయుగం నుంచి కలియుగం వరకు.. ఆఫ్రికా నుంచి అంటార్కిటికా ఖండాల వరకూ విస్తరించిన కథను చెప్పబోతున్నారని టైటిల్ గ్లింప్స్ ని బట్టి అర్థమైంది. ఈ నేపథ్యంలో తదుపరి షెడ్యూల్ కోసం చిత్ర బృందం అంటార్కిటికాకి వెళ్లనుందని తెలుస్తోంది.



# డేట్ ఫిక్స్



కోర్ట్' చిత్రంలో హర్ష్ రోషన్, శ్రీదేవీ తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. మళ్లీ ఇప్పుడు వీరిద్దరూ కలిసి 'బ్యాండ్ మేళం' అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 13న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రిలీజ్ చేసిన టీజర్, 'తిప్పు కుంటానవ్' అనే పాట ఎంతగా వైరల్ అయ్యాయో అందరికీ తెలిసిందే.

ఇక తాజాగా ఈ మూవీ నుంచి రెండో పాటను విడుదల చేశారు. 'పల్లెలోని సందల్లన్ని మీవే' అంటూ సాగే ఈ మెలోడీ పాటను హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. పాటను రిలీజ్ చేసిన అనంతరం ఆయన టీమ్‌కి బెస్ట్ విషెస్‌ను తెలియజేశారు.

# డబ్బింగ్ షురూ...

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం 'పెద్ది'కి సంబంధించి కీలక అప్డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా డబ్బింగ్ పనులను రామ్ చరణ్ తాజాగా ప్రారంభించారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత చరణ్ నటిస్తున్న సోలో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. డబ్బింగ్ ప్రారంభించిన విషయాన్ని రామ్ చరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. డబ్బింగ్ స్టూడియోలో దర్శకుడు బుచ్చిబాబుతో సరదాగా గడుపుతున్న 'బిహైండ్ ది సీన్స్' (బీటీఎస్) వీడియోను ఆయన పోస్ట్ చేశారు. ఈ వీడియోలో దర్శకుడిని రామ్ చరణ్ ఆటపట్టిస్తూ, నవ్విస్తూ కనిపించారు. "పెద్ది డబ్బింగ్ స్టార్ట్స్... వాట్ ఈజ్ ఇట్" అంటూ చరణ్ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇటీవలే ఫిబ్రవరి 15న బుచ్చిబాబు పుట్టినరోజు సందర్భంగా చరణ్ సోషల్ మీడియాలో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. బుచ్చిబాబు ప్యాషన్, కథలోని అంశాలను డీల్ చేసే విధానం తనకు ప్రతిరోజూ స్ఫూర్తినిస్తోందని చరణ్ పేర్కొన్నారు. తాజా వీడియోలో వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టమైంది.

స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

వృద్ధి సినిమాస్, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ బాధ్యతలు, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపడుతున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.వీడియోలో "బుచ్చి.. చికిరి పాటలో మోహిత్ చౌహాన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే.. నువ్వు పాడావా ఆయన పాడాడా? అనే డౌట్ వచ్చిందయ్యా.. నాకు డబ్బింగ్‌లో కూడా అలా యాక్టింగ్ చేయమని చెప్పకు. డబ్బింగ్ నేనే చెప్పానండి' అని బుచ్చిబాబుతో చరణ్ చెప్పడం నవ్వులు పూయించింది. ఈ వీడియో ప్రస్తుతం షోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇందులోని సెకండ్ సింగిల్ 'రై రై రారా' నేడు రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది.



# ఫ్యామిలీ థ్రిల్లర్..

ప్రేక్షకులకు 'మిస్సమ్మ', 'టాటా బిర్లా మధ్యలో లైలా', 'అదిరిందయ్యా చంద్రం' వంటి కామెడీ సినిమాలు గుర్తొస్తాయి. సుమారు దశాబ్దం తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. శివాజీ స్వీయ నిర్మాణంలో రూపొందిన ఈ క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్ థియేటర్లలోకి రావడానికి రెడీ అయింది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా రిలీజ్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. శివాజీ, లయ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. 'మిస్సమ్మ', 'అదిరందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్ క్రియేట్ అయింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రచారంలో భాగంగా తాజాగా రిలీజ్ ట్రైలర్ ను లాంచ్ చేశారు.

"నేను సరదా సరదాకే నెత్తి పగల కొట్టేవాడిని.. నువ్వు కొట్లాడదాం అంటున్నావ్.. చూస్కో మళ్లా" అంటూ రోహన్ చెప్పే ఫన్నీ సోషల్ మీడియా మీమ్ డైలాగ్ తో ప్రారంభమైన 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ట్రైలర్ ఆకట్టుకుంటోంది. తొక్కించేద్దాం, నరికేద్దాం అంటూ వైలెంట్ గా మాట్లాడే కొడుకు రోహన్.. సంపాదించే దానికంటే ఎక్కువ డబ్బులు వస్తాయని లంచాలు తీసుకోమని పోరు పెట్టుకునే భార్య లయతో వేగలేకపోతున్న నిజాయితీ గల పంచాయతీ సెక్రటరీగా శివాజీ కనిపించారు. అయితే ఈ ఫ్యామిలీ అనుకోకుండా ఓ క్రైమ్ లో ఇరుక్కున్నట్లు తెలుస్తోంది. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం అనుకోకుండా కొన్ని విచిత్రమైన, ఊహించని నేరాల్లో ఎలా ఇరుక్కుంది? దానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే పాయింట్‌తో 'సాంప్ర దాయిని సుప్పిని సుద్దపూసని' సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్ ని బట్టి అర్థమవుతోంది. ఓవైపు నవ్వులు పూయి స్తూనే, మరోపక్క ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిందీ ట్రైలర్. క్రైమ్, కామెడీ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేస్తూ కట్ ఆసక్తికరంగా కట్ చేశారు. సినిమాలో ఉన్న ప్రధాన పాత్రలన్నీ పరిచయం చేశారు కానీ.. శివాజీ ఫ్యామిలీ చేసిన క్రైమ్ ఏంటనే ఉత్సుకత కలిగించారు.

సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాకి సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హీరో శివాజీ స్వయంగా నిర్మిస్తున్నారు. 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' తర్వాత ఈటీవీ విన్‌తో కలిసి ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. మార్చి 6న గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకు రాబోతున్నారు.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.